REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 294 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 08-05-2025 | పేజీలు : 6

# నైపుణ్యంతో నాణ్యమైన సేవలు

- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ
- నేను నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటా..టెక్నాలజీ గురించి తెలుసుకుంటా
- స్వర్ణాంధ్ర, జీఎస్డీపీపై చంద్రబాబు సమీక్ష
- ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్
- జనాభా నిర్వహణపై త్వరలో ప్రత్యేక విధానం



**అమరావతి, మే 7 (జనస్వరం) :** ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉద్యోగులందరూ నైపుణ్యాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు, కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు అందరూ నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రణాళిక, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. 'నేను కూడా నిత్యం మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై దృష్టి పెడతాను. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనతో ఎలాంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటాను. ప్రతి ఉద్యోగి శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా, నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందిస్తామని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన నివేదికలు ఒకటి జూన్ నాటికి, మరొకటి సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక విధానాలైన జీరో పావర్టీ పీ4, జనాభా నిర్వహణ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తవుతాయని అధికారులు చెప్పారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్లు నెలకొల్పేందుకు 143 స్థలాలు గుర్తించారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన రాష్ట్రస్థాయి కమిటీ వేస్తారు. దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, సాధికార బృందాలతో పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

**జనాభా సమతుల్యతే లక్ష్యం :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జనాభా నిర్వహణ విధానం తీసుకొస్తున్నారు. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి వాటి ఆధారంగా విధానం రూపొందిస్తామని అధికారులు చెప్పారు. సమీక్షా సమావేశంలో ముందుగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులపై ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందన్నారు.

## యుద్ధం పై అప్రమత్తం

### విశాఖ, ఒంగోలు, బాపట్లలో మాక్ డ్రిల్



**విశాఖపట్నం/బాపట్ల/ఒంగోలు, మే 7 (జనస్వరం) :** పాకిస్థాన్‌తో ప్రస్తుత యుద్ధ వాతావరణం సమయంలో ఊహించని విధంగా దాడులు జరిగితే ఎలా తప్పించుకోవాలి..? ప్రాణాలు కాపాడుకోవడానికి ఏం చేయాలి..? అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుంది..? అన్నదానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం విశాఖపట్నం, ఒంగోలు, బాపట్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. విశాఖపట్నంలో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేపట్టారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఏరియాలోని రెండుచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. రాణీబొమ్మ సెంటర్‌లో జేఎం బక్షి సంస్థకు చెందిన భవనాలపై ఉగ్రవాదులు పొగబాంబులతో దాడులు చేసిన సన్నివేశాన్ని సృష్టించారు. అగ్నిమాపక దళం మంటలను అదుపు చేయగా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మాస్కులు ధరించి నిచ్చెన సాయంతో భవనంలోకి వెళ్లి అక్కడున్న ఉద్యోగులను కిందికి తీసుకువచ్చారు. అక్కడికి సమీపంలోని క్వీన్ మేరీ పాఠశాలలోనూ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు పాఠశాలలోకి వస్తే ఏమి చేయాలనే దానిపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఎన్‌సీసీ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్ కలిసి మాక్ డ్రిల్ నిర్వహించాయి. వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయం, విశాఖపట్నం పోర్టులతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మాక్ డ్రిల్ చేపట్టాయి. ఒంగోలులో రైల్వేస్టేషన్, బస్టాండ్‌తో పాటు ముఖ్యమైన ప్రాంతాలలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. బాపట్ల రైల్వే స్టేషన్‌లో పోలీసులు మాక్‌డ్రిల్ చేపట్టారు.

# చివరి ఉగ్రవాదినీ ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

- పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పింది
- ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి యావత్ జాతి మద్దతిస్తుంది
- క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి
- సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు
- భారత సైన్యాన్ని కించపరచినా... దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు
- కాంగ్రెస్‌లో కొందరు నాయకులు తమ వైఖరిని మార్చుకుంటే మంచిది
- హైదరాబాద్‌లో మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**హైదరాబాద్, మే 8 (జనస్వరం) :** 'భారతదేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి, పహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్కరం చూసాము. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసింది. చివరి ఉగ్రవాదినీ అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలన్నారు. దేశంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలని, భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. పాక్ సైనిక కేంద్రాల జోలికి పోకుండా, సాధారణ పౌరులకు ఇబ్బందులు కలుగకుండా ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం ముందుకు సాగడం అభినందనీయం. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజలంతా కట్టుబడి ఉండాలి. భారతదేశ ఐక్యతను చాటాలి.

**ఉగ్ర దాడులకు బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడూ కోరుకున్నాడు :**

ఏప్రిల్ 22న పెహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరిట మారణహోమం సృష్టించారు. 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి పర్యాటకులను చంపిన విధానం దారుణం. కలిమా చదవమని హిందువా, ముస్లిమా అని గుర్తించి మరీ చంపారు. ఇలాంటి ఘాతుకానికి దేశం సరైన రీతిలో బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకున్నాడు. గత రాత్రి భారత సైన్యం 9 ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరపడంతో మనం ఆపరేషన్ సిందూర్ ను మొదలుపెట్టాం. 15 నుంచి 200 కిలోమీటర్ల లోపలి వరకు భారత సైన్యం వెళ్లి, ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం ద్వారా ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయం.

**ప్రతిసారి సహనం.. సహనం అంటూనే ఉన్నాం :**

కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రమూకలు కశ్మీరీ పండిట్స్‌ని చంపేశారు. అంత్యక్రియలు చేయడానికి శ్మశానానికి తీసుకువెళ్లిన వారిని కూడా చంపేశారు. హిందువుల మీద దాడి అనాదిగా జరుగుతూనే ఉంది. సరైన సమయంలో సరైన చర్య మోదీ తీసుకున్నారు. మన ఆర్మీ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తున్నాం. మేమంతా మీతో ఉన్నాం. ప్రత్యేకించి యుద్ధం సమయంలో పాకిస్థాన్‌కి గట్టి పాఠం నేర్పాల్సి ఉంది. గతంలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్ తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఏ ఘటన జరిగినా, ఎలాంటి ఉపద్రవం ఎదురైనా - సహనం, శాంతి అంటూనే ఇంతవరకు తెచ్చుకున్నాం. ఇప్పుడు గట్టిగా గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానిలో ఆపరేషన్ సిందూర్ తిరిగి వీరత్వాన్ని నింపింది.


**సెలబ్రిటీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలి :**

మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణగదొక్కేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు ఎవరూ, ఎక్కడా జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఆ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టవద్దు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కలా మొరగవద్దు. క్లిష్ట సమయంలో మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీకి సూచించాను" అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంలో బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి. పాకిస్థాన్ మీద ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో - పాకిస్థాన్‌కి అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలి. పాకిస్థాన్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే నేను చెప్పాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్‌కి మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పాను.

**ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ వరకూ వచ్చాయని గుర్తుంచుకోవాలి :**

ఎవరి పని వారు శ్రద్ధగా, నిబద్ధతతో జాతి ప్రయోజనాల కోసం చేసుకోవాలి. దేశాన్ని ప్రేమించాలి. ఉద్రిక్త పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాలూ కేంద్రానికి మద్దతుగా నిలబడతాయి. ఈ రోజు మాక్ డ్రిల్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఎవరికి వారు బాధ్యతతో మాట్లాడాలి. సోషల్ మీడియాలో సైతం జాగ్రత్తగా ప్రవర్తించాలి. ఏ మాత్రం ఇష్టానుసారం మాట్లాడినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. కేవలం ఇది సరిహద్దుల్లో జరుగుతున్న వ్యవహారం కాదు. ఆంధ్రప్రదేశ్ కు కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటు వైపు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం... మనకు ప్రమాదం అన్ని వైపుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరం" అన్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ :** 08 మే 2025,
**తిథి :** శుద్ధ ఏకాదశి (మ.12:33వ.కు),
**నక్షత్రం :** ఉత్తర (రా.09:08వ.కు)
**బ్రహ్మ ముహూర్తం :** తె.04:07ల తె.04:55
**రాహుకాలం :** మ.01:40ల మ.03:15,
**యమగండం :** ఉ.05:43ల ఉ.07:19,
**వర్జ్యకాలం :** తె.02:19ల తె.04:21

## ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ :** 08 మే 2025,
**ఫజర్ :** తెల్లవారుజామున గం. 04:38
**సూర్యోదయం :** ఉదయం గం. 05:54
**జొహర్ :** మధ్యాహ్నం గం. 12:17
**అసర్ :** సాయంత్రం గం. 03:29
**మఘ్రిబ్ :** సాయంత్రం గం. 06:39
**ఇష :** రాత్రి గం. 07:55

డిజిటల్ పోటీ ప్రపంచంలో ఎదగాలంటే వెబ్ సైట్ తప్పనిసరి.
అతి తక్కువ ధరకే చేయబడును
- న్యూస్ వెబ్ సైట్
- ఈ పేపర్ వెబ్ సైట్
- ఇన్ఫర్మేషన్ వెబ్ సైట్
- బిజినెస్ వెబ్ సైట్
- వ్యక్తిగత వెబ్ సైట్
- ఆర్గనైజేషన్ వెబ్ సైట్
- మీకు నచ్చిన విధంగా చేయబడును

సెల్/వాట్సప్ +91-9642067900 వివరములకు సంప్రదించండి
WEB DIGITAL WAY
Visit www.webdigitalway.com

జన స్వరం
విలేకరులు కావలెను
"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# చెల్లికి మేలు చేస్తున్న జగన్ ?

## ఎడిటోరియల్

ఏపీలో అధికార పక్షంలో మూడు పార్టీలు ఉన్నాయి. అవి అన్నీ కలసి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. 2029లో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేస్తాయి. ఆ రాజకీయ పొత్తు ఇప్పట్లో విచ్చిన్నం అయ్యేది కాదు. ఇక చూస్తే విపక్షంలో వైసీపీ బలంగానే ఉంది ఎందుకంటే నిన్నటిదాకా ఆ పార్టీ అధికారంలో ఉంది. వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్‌లో ఎంపీ దాకా అంతా వైసీపీ వారే ఉన్నారు. గ్రాస్ రూట్ లెవెల్ దాకా పార్టీ ఉంది. ఇక 2024 ఎన్నికల్లో 40 శాతం ఓటు షేర్ కూడా వైసీపీకి దక్కింది. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు 30 దాకా ఎమ్మెల్సీలు ఉన్నారు. దాంతో ఎవరు కాదన్నా ఔనన్నా వైసీపీయే ఏపీలో ప్రధాన ప్రతిపక్షం. కానీ ఆ పార్టీ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తోందా అంటే అక్కడే డౌట్ కొడుతోంది. ఉన్న 11 మంది ఎమ్మెల్యేలతో జగన్ అసెంబ్లీలోకి వెళ్ళి అధికార కూటమిని నిలదీయవచ్చు. కానీ ఆ పని చేయడం లేదు. ఇక జనంలోకి అధినాయకుడూ వెళ్ళడం లేదు, వైసీపీ నేతలూ పోవడం లేదు. ఆ పార్టీలో కొందరు మీడియా ముఖంగా నాలుగు విమర్శలు చేస్తే అదే విపక్ష పాత్ర అని భావిస్తున్నారు. దాంతో ఏపీలో అధికార పక్షం వైపు ఖాళీ లేకపోయినా విపక్షం సైడ్ మాత్రం అతి పెద్ద రాజకీయ శూన్యత ఉందని అంటున్నారు. సరిగ్గా ఈ పాయింట్‌నే ఏపీసీసీ చీఫ్ షర్మిల పట్టుకుందా అన్న చర్చ సాగుతోంది. ఆమె ఇటీవల గుజరాత్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశాలకు హాజరయ్యారు. అక్కడ ఏపీ వ్యవహారాల ఇంచార్జితో కీలక సమావేశం జరిగిందన్నది ప్రచారంలో ఉంది. మరి ఏ రకమైన దిశా నిర్దేశం పార్టీ పెద్దలు చేశారో ఏమో తెలియదు కానీ ఏపీకి తిరిగి వచ్చిన తరువాత షర్మిల స్ట్రాటజీ మార్చేశారు. ఆమె జగన్ ఊసే ఎత్తడం మానుకున్నారు. నేరుగా ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని ఆమె విమర్శిస్తున్నారు. అమరావతి రాజధానికి నిధులు ఇవ్వని ప్రధాని మోడీ మీద విమర్శలు



చేశారు. ఇపుడు చూస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య మీద ఆమె స్పందించారు. కార్మికులతో కలసి ఆమె దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. ఉక్కు కార్మికులను అనవసరంగా రెండు వేల మంది దాకా తీసేశారని వారిని తిరిగి విధులలో చేర్చుకోకపోతే తాను అమరణ దీక్ష చేస్తానని షర్మిల ప్రకటించారు. ఒక విధంగా ఇది పవర్ ఫుల్ స్టేట్మెంట్ గానే చూడాలి. షర్మిల కనుక ఆ రకంగా దీక్ష చేస్తే ఆమె హైలెట్ అవడం ఖాయం. ఉత్తరాంధ్ర అంతటా స్టీల్ ప్లాంట్ ప్రభావం ఉంది. దాంతో ఆమె ఆందోళనకు మంచి రియాక్షన్ వస్తుంది. ఇక పోతే ప్రజా సమస్యల మీద కాంగ్రెస్ బాగానే స్పందిస్తోంది అన్న మేసేజ్ కూడా జనంలోకి వెళ్తుంది. ఒక్కసారి కనుక అలా జరిగితే జనం కాంగ్రెస్‌ని సీరియస్‌గా చూడడం మొదలుపెడితే అపుడు ఏపీలో ఇబ్బంది పడేది కచ్చితంగా వైసీపీయే అని అంటున్నారు. ఏపీలో విపక్ష పాత్రను పోషించడానికి వైసీపీని రీప్లేస్ చేయడానికి షర్మిల ఒక వ్యూహం ప్రకారం ముందుకు సాగుతున్నారని అంటున్నారు. ఆమె జిల్లా టూర్ల వెనక ఉన్న ఆలోచనలు ఇవే అంటున్నారు ఇప్పటికైనా వైసీపీ మేలుకోకపోతే నవ్విన నాపచేనే పండుతుందన్న చందంగా కాంగ్రెస్ మళ్ళీ ఏపీలో బలంగా నిలదొక్కుకునే అవకాశాలనూ ఎవరో కొట్టి పారేయలేరని అంటున్నారు.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## అల్లూరి స్ఫూర్తితో కోవర్టులను ఏరి పారేస్తా

**- చంద్రబాబు నాయుడు కోసం అవసరమైతే ప్రాణాలు అర్పిస్తా**
**- నా టార్గెట్ పల్లా మాత్రమే కాదు.. మిగిలిన చీడ పురుగులను ఏరి వేస్తా**
**- అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



**విశాఖపట్నం, మే 7 (జనస్వరం) :** తెల్ల దొరల గుండెల్లో అగ్గిపిడుగు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితో టీడీపీలో కోవర్టులను ఏరివేస్తానని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం ఆయన పార్క్ హెటల్ సమీపంలోని బీచ్ రోడ్‌లో ఉన్న అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు బ్రిటిష్ వారితో పోరాటం చేశారన్నారు. తాను కూడా అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితోనే టీడీపీని కాపాడుకుంటానన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు కోసం అవసరమైతే ప్రాణాలను కూడా తృణప్రాయంగా అర్పిస్తానన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు వైసీపీకి కోవర్టుగా మారిపోయారని మరోసారి ప్రస్తావించారు. టీడీపీ రక్షణకు ఒక సైనికుడిలా పనిచేసి ద్రోహులను ఏరి వేస్తానని.. అల్లూరి సాక్షిగా తెలియజేస్తున్నానన్నారు. తన టార్గెట్ కేవలం పల్లా శ్రీనివాసరావు మాత్రమే కాదని.. పల్లా శ్రీనివాసరావు లాంటి అనేకమంది కన్న తల్లి లాంటి పార్టీని భ్రష్టు పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్న.. చీడ పురుగులను నిర్ధాక్షణంగా ఏరి పారేస్తానని రామ్ తెలిపారు.

**భారత సైనికులకు తెలుగు శక్తి సెల్యూట్ :**

కేవలం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ మాత్రమే కాకుండా పాకిస్తాన్ లోపల 100 కిలోమీటర్ల వరకు వెళ్లి ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన భారత వాయు సేనకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. మన సైనికులకు ప్రతి ఒక్క భారతీయుడు తమ సంఘీభావాన్ని తెలపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పెహల్గాం దాడిలో 25 మంది అమాయకులను కాల్చి చంపిన తీవ్రవాదులకు భారత సైన్యం "ఆపరేషన్ సింధూర్" పేరుతో తగిన బుద్ధి చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు కొల్లి రత్నకుమారి, ఆర్‌వివి సత్యనారాయణ, కే.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై టీడీపీ నేతల హర్షం

**కేంద్రానికి, మోదీకి సంపూర్ణ మద్దతు**



**మంగళగిరి, మే 7 (జనస్వరం) :** పహల్గామ్‌లో జరిగిన నరమేధానికి ప్రతిగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా సాగుతూ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలు "వందే మాతరం" నినాదాలతో భారత్ మాతకు జేజేలు పలికారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్న కేంద్రానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "ఉగ్రవాదులపై జరిగిన దాడిని యావత్ దేశం గర్వంగా చూస్తోంది. ఉగ్రమూకలను అంతమొందించేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలకు టీడీపీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పునర్నిర్మాణ సభలో ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు" అని అన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా యావత్ దేశం మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. భారత సైన్యం ధైర్యంగా ఉగ్రవాదులను నిలువరించుతూ పౌరుల భద్రతను పరిరక్షిస్తుందని అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ, "ప్రపంచ మద్దతుతో భారత్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను హతం చేయడం గర్వకారణం. పాకిస్తాన్‌లోని ఉగ్రమూకలు ఇప్పుడు భయంతో వణికిపోతున్నాయి. మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ భద్రతను కాపాడటానికి కీలకంగా మారుతున్నాయి. ప్రతి ఒక్కరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్రానికి మద్దతుగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, బాష్యం విద్యాసంస్థల అధినేత బాష్యం రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేతలు రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, గంటా గౌతమ్, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా టీచర్ ఉద్యోగాల పేరిట భారీ మోసం

**- బాధితుల మొరపై స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు**



**మంగళగిరి, మే 7 (జనస్వరం) :** విజయనగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో యోగా టీచర్ ఉద్యోగాల పేరుతో భారీ మోసం జరిగినట్లు బాధితులు ఆరోపించారు. బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ పేరుతో ఒక్కొక్కరితో రూ.3 లక్షల చొప్పున వసూలు చేసి నకిలీ పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారని బాధితులు తెలిపారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే, వైసీపీ నాయకులు లేళ్ల అప్పిరెడ్డి, అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్లను ఉటంకించి బెదిరింపులకు గురిచేశారంటూ ఆరోపించారు. ఈ విషయమై బాధితులు ఎస్.సయ్యద్ వళ్ళీ, వై. లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబులకు అర్జీలు ఇచ్చి న్యాయం కోరారు. సమస్యను సీరియస్‌గా తీసుకున్న నేతలు సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్లలో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

**ఇతర వినతులు :**

**ప్రకాశం జిల్లా :** తర్లుపాడు మండలం బుడ్డెపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు తన గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, సబ్ కలెక్టర్ ఆదేశించినా చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు.

**కర్నూలు జిల్లా :** ఆస్పరి మండలం తంగరడోన గ్రామానికి చెందిన జి.రంగారెడ్డి తన ఆస్తులను కబ్జా చేసేందుకు రౌడీ షీటర్ షణ్ముఖరెడ్డి కుట్రలు పన్నుతున్నాడని, తన కుటుంబాన్ని రక్షించమని కోరారు.

**చిత్తూరు జిల్లా :** పుంగనూరు మండలానికి చెందిన ఎస్.నూరుల్లా, ఎన్నికల ముందు చంద్రబాబు పర్యటన సందర్భంగా తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.


**సత్యసాయి జిల్లా :** గుడిబండ మండలం కొంకల్లు గ్రామానికి చెందిన హెచ్. హనుమేష్ తనకు కేటాయించిన ఇంటి స్థలాన్ని వైసీపీ అనుచరుడు రమేష్ ఆక్రమించాడని, స్థలం తిరిగి అప్పగించాలని కోరాడు.

**ప్రకాశం జిల్లా :** కురిచేడు మండలం పడమర గంగవరం గ్రామానికి చెందిన ఒంకా జయరామిరెడ్డి, తమ భూమిని అక్రమంగా మరొకరికి ఆన్‌లైన్ చేశారని, అది రద్దు చేసి తమ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని అభ్యర్థించారు.

**ఏపీ ఎంప్లాయిస్ అగ్రికల్చర్ అసోసియేషన్ :** వ్యవసాయ శాఖలో బదిలీలకు అవకాశాలు కల్పించాలని, వైసీపీ సానుభూతి ఉన్న అధికారులు రైతులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

## సుగవాసి పాలకొండ్రాయుడు మృతి టీడీపీకి తీరని లోటు

**రాష్ట్ర అధ్యక్షులు పల్లా, మంత్రులు జనార్ధన్, రాంప్రసాద్ రెడ్డి**



**పులివెందుల మే 7 (జనస్వరం) :** ఉమ్మడి కడప జిల్లా రాయచోటి పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతిచెందడం పార్టీకి తీరని లోటని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. వారి మరణం రాష్ట్రానికి టీడీపీకి తీరని లోటని సుగవాసి పాలకొండ్రాయుడు గత నాలుగు దశాబ్దాలుగా తన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. సుగవాసి పాలకొండ్రాయుడు ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాలకొండ్రాయుడు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారన్నారు. సుగవాసి పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టీడీపీకి తీరని లోటన్నారు. సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో బీసీల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన మరణించినప్పటికీ ఎల్లవేళలా మా గుండెల్లో ఉంటారన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా టీడీపీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టీడీపీ ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వించిపేటలో కొత్త మంచినీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

**సుజనా చౌదరికి కొండ ప్రాంత ప్రజల కృతజ్ఞతలు**





**విజయవాడ, మే 7 (జనస్వరం) :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 55వ డివిజన్ వించిపేటలో, నైజాం గేట్ నుండి కొప్పుల వారి వీధి వరకు కొత్తగా మంచినీటి పైప్ లైన్ వేయడం కోసం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పల్లంటి ఆదిబాబు, టీడీపీ, బీజేపీ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో, కొండ ప్రాంత వాసులు తమ ప్రాంతానికి అభివృద్ధి పనులను తీసుకొచ్చినందుకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకొల్లులో రూ.250 కోట్లతో 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు శ్రీకారం

**పాలకొల్లు, మే 7 (జనస్వరం) :** నియోజకవర్గంలోని విద్యుత్తు సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.250 కోట్లతో 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. బుధవారం నాగరాజుపేటలో రూ.2.83 కోట్ల వ్యయంతో నిర్మితమైన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రి రామానాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బెజవాడ కోడు వద్ద రూ.42.23 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణం, కొంతేరు గ్రామంలో గ్రావెల్ రహదారులు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు జరిపారు. మొత్తం రూ.4.16 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభం పలికారు.





**ప్రజలకు విద్యుత్ సమస్యలు ఇకముందు లేవు :**
బహిరంగ సభలో మాట్లాడిన మంత్రి రవికుమార్, "విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు వారానికి ఒకసారి సమీక్షలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయానికి, ఆక్వా రంగానికి నిరాటంక విద్యుత్ అందిస్తున్నాం," అన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ, "గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ కూడా నిర్మించలేదు. ప్రజల అవసరాలను పట్టించుకోని ప్రభుత్వం ఇక అవసరం లేదని ప్రజలు గమనించాలని" పిలుపునిచ్చారు.

**ఇరిగేషన్ అభివృద్ధి పురోగతి :**
నాగార్జునసాగర్ ఆధారిత కాలువల పునరుద్ధరణ పనులు మొదలుపెట్టి మూడు టీఎంసీల నీటిని నిల్వచేసేలా చర్యలు తీసుకున్నామని, 20 లక్షల చేప పిల్లలను వదిలామని మంత్రి వివరించారు.

**విలువల కోసం పోరాటం చేస్తున్న టీడీపీ :**
కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. టీడీపీ మాత్రమే నిజమైన ప్రజాహిత పార్టీ అని, గాలి జనార్దన్ రెడ్డికి శిక్ష విధింపుతో 'సత్యమే జయతే' అన్న న్యాయం నిరూపితమయ్యిందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు, విద్యుత్ శాఖ అధికారులు, టీడీపీ సీనియర్ నాయకులు, బీజేపీ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో తొలి రోజు రాజకీయ శిక్షణా కార్యక్రమం విజయవంతం

**మంగళగిరి, మే 7 (జనస్వరం) :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ జాతీయ కార్యాలయంలో రెండు రోజుల పాటు రాజకీయ శిక్షణా కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. మంగళవారం జరిగిన తొలి రోజు శిక్షణ కార్యక్రమం శాసనమండలి సభ్యుడు, హెచ్ఆర్డీ ఇన్‌చార్జి వేపాడ చిరంజీవిరావు పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో ఐదు జోన్‌ల నుండి ఒక్కొక్క నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాయకులను శిక్షణ ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో మొదటిగా తెనాలి నియోజకవర్గానికి చెందిన 48 మంది నాయకులకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా టీడీపీ ఆశయాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, 'విజన్ 2047' లక్ష్యాల అవసరంపై నేతలు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరిచూర్ అశోక్ బాబు, శాసన మండలి సభ్యుడు వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ సింధూర్" విజయంతో భారత సత్తా మరోసారి చాటించింది

**ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**




**ఏలూరు, మే 7 (జనస్వరం) :** "ఆపరేషన్ సింధూర్" విజయవంతం కావడంపై ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు. టెర్రరిస్ట్ స్థావరాలపై భారత్ జరిపిన దాడుల దృశ్యాలను ఆయన మీడియా ఛానళ్లలో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరిక పంపిందని పేర్కొన్నారు. పహల్గాం కిరాతక దాడికి ప్రతీకార చర్యగా భారత్ ఈ దాడులు జరిపిందన్నారు. అర్ధరాత్రి 9 ఉగ్ర శిబిరాలపై జరిపిన దాడులను స్వాగతిస్తున్నామని చెప్పారు. అమా యకులపై దాడి కాకుండా ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని, అత్యంత ఖచ్చితత్వంతో దాడు లు నిర్వహించిన భారత ఆర్మీకి అభినందనలు తెలిపారు. భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాల నుంచి మద్దతు లభిస్తోందని పేర్కొన్న రెడ్డి అప్పల నాయుడు, ఉగ్ర శిబిరాలపై దాడులు చేసి ముష్కరు లకు తగిన బుద్ధి చెప్పిన భారత్ శక్తిని ప్రపంచం మళ్లీ గుర్తించిందన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించాలన్న ఉగ్రవాదుల కుట్రలను భారత్ తిప్పి కొట్టిందని చెప్పారు. ఉగ్రవాదం నిర్మూలనలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతుగా నిలిచారని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సహా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై సైన్యం మెరుపు దాడులు జరిపిందని, పాక్ తిరిగి దాడికి దిగితే తిప్పికొట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని యావత్ భారత జాతి హర్షాతిరేకాలతో అభినందిస్తోందన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం


**- టీడీపీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు**

**- పాస్టర్ల గౌరవ వేతనం విడుదల చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**



**విజయవాడ, మే 7 (జనస్వరం) :** క్రైస్తవుల అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని టీడీపీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పాస్టర్లకు ఈస్టర్ సందర్భంగా ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసినందకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ టీడీపీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, టీడీపీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులకు అభివృద్ధి సాధ్యమన్నారు. క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు పాస్టర్లకు 7 నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేసినందకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగంగానే క్రైస్తవులు అభివృద్ధి చెందాలనే ఆలోచనతో అన్ని విధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. గౌరవం వేతనం పొందాలనుకునే పాస్టర్లకు త్వరలోనే నూతన ఎన్ రోల్ మెంట్ నోటిఫికేషన్ వస్తుందని దానికి సంబంధించి డాక్యుమెంట్‌లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ పుష్ప రాజు, చార్లెస్,రాజ శేఖర్, నూజివీడు ప్రభాకర్, బిషప్ జీవరత్నం, పాస్టర్స్ జయరాజ్, రాజారావు, జూన్ బాబు, ఫిలిప్పీ, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.ద

## భక్తుల సౌకర్యార్థం.. ప్రాణదాత ట్రస్టుకు విరాళం..



**శ్రీశైలం, మే 7 (జనస్వరం) :** శ్రీశైలమహాక్షేత్రంలో శ్రీశైలదేవస్థానం భక్తుల సౌకర్యార్థం ప్రాణదాతలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక వైద్యసేవలు అందించే నిమిత్తం ప్రాణదాత ట్రస్ట్ ద్వారా వైద్యశాల నిర్మించేందుకుగాను భక్తుల ద్వారా విరాళాలు సేకరిస్తున్న నేపథ్యంలో బుధవారం వంకదారి రామకృష్ణయ్య, కుటుంబసభ్యులు రాధాప్రసాద్ గుంతకల్లు వారు రూ.5,00,000ల డీడీని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములు, పర్యవేక్షకులు టి.హిమబిందు, రవిలకు అందజేశారు. దాతలకు విరాళానికి సంభందించిన రసీదుతో పాటుగ స్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

## మహానాడు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు



**పులివెందుల, మే 7 (జనస్వరం) :** కడపలో మహానాడు నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం కడప, కమలాపురం ఎమ్మెల్యేలు ఆర్ మాధవి రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి కలిసి స్థలాన్ని పరిశీలించారు. చింతకొమ్మదిన్నె మండలంలోని పబ్బాపురం గ్రామంలోని పొలంలలో దాదాపు 145 ఎకరాలు మహానాడు సభ కోసం గత నాలుగు రోజులుగా సభ కోసం జెసిబిలతో కంపచెట్లు తొలగించడం, గుట్టలు మిట్టలు లేకుండా చదును చేయడం, కూలీలతో చిన్నచిన్న కంపలను తొలగించడం, సభ నిర్వహణకు అనుకూలంగా ఏర్పాట్లను చేయడం కోసం కృషి చేస్తున్నారు. పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి పూర్తిస్థాయిలో మహానాడు నిర్వహణ పనులను పరిశీలిస్తున్నారు.

## వేంపల్లెలో ఘనంగా వాసవి మాత జయంతి



**పులివెందుల మే 7 (జనస్వరం) :** పులివెందుల నియోజకవర్గం వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి మహోత్సవం వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చం ద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో వాసవి మాతకు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణతో పంచా మృతాభిషేకం, కుంకుమార్చన, నైవేద్యం, మంత్రపుష్పం, మహా మంగళహారతి విశేష పూజలు నిర్వహించామన్నారు. అలాగే మూలవిరాట్ అమ్మవారికి తామర గింజలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్షకుంకుమార్చన, లలితా సహస్రనామ స్తోత్తరాలు, వాసవి నామ అష్టోత్తర నామవలి పటించారు. మహిళలు అమ్మవారిని పల్లకిపై కూర్చ బెట్టి ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం వాసవి మాతకు సహస్ర దీపాలం కరణ, ఊంజల సేవ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. శాశ్వత ఉభయదారులచే పూజా కార్యాక్రమాలు, అల్పాహారం, అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల తహశీల్దార్ హరినాథ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో ఎమ్మెల్యే సుందరపు పర్యటన



**యలమంచిలి, మే 7 (జనస్వరం) :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే పర్యటించారు. మార్కెట్ యార్డు దేవస్థానం స్థలాలను, సందర్శించారు. మార్కెట్ యార్డును ధర్మవరం వీధిలో ఉన్న మార్కెట్లోకి మార్చాలని అధికారులతో చర్చించారు. గ్రామ కంఠంలో ఉన్న భూముల ఆక్రమించిన వారిని ప్రశ్నించారు. భూ అక్రమాలు, గ్రామ కంఠంలో ఉన్న ప్రదేశాలు ఆక్రమించి నందుకు, తీవ్రంగా ఖండించారు. యలమంచిలి పట్నంలో ప్రభుత్వ స్థలాలు, ఆక్రమించడం వల్ల కొత్త హాస్పిటళ్లు, ప్రజలకు ఉపయోగపడే ఆఫీసులు కట్టలన్న స్థలాలు లేకుండా గత ప్రభుత్వం ఆక్రమించి నందుకు స్థానిక ఎమ్మెల్యే వారిపై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, ఎమ్మార్వో ఆఫీస్ డిడి వినయ్, ఆర్ఐ, సర్వేయర్, మున్సిపల్, ఎమ్మార్వో సిబ్బంది తదితరులు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరికి సీఐటీయూ నేతల నివాళి



**అచ్యుతాపురం, మే 7 (జనస్వరం) :** నియోజకవర్గంలో మోసయ్యపేట గ్రామంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు మారిశెట్టి వెంకట అప్పారావు మాస్టారు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలకులను ఎదురించి సాయుధ పోరాటం నిర్వహించారని అన్నారు. 1924 మే 7న కొయ్యూరు ప్రాంతంలో బ్రిటిష్ వారు అల్లూరిని పట్టుకొని కాల్చి చంపారని గుర్తు చేశారు. అల్లూరి గిరిజన హక్కుల పరిరక్షణ కోసం పోరాడి, మన్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆనాడే విద్యా అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిన అల్లూరి స్ఫూర్తితో దేశ ప్రజలకు సమాన హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక వనరులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వాటి సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, మండల కన్వీనర్ కె.సోమనాయుడు, యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్‌కు పార్టీలో సముచిత స్థానం

**- రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది**

**- పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం**

**- మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు**



**శేరిలింగంపల్లి, మే 7 (జనస్వరం) :** ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరి లింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజ ల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తా మని వెల్లడించారు.

## తప్పుడు పరిశోధనలతో నిధుల దుర్వినియోగం

**సెంటెగ్రో స్వచ్ఛంద సంస్థ ఆరోపణ**

**హైదరాబాద్, మే 7 (జనస్వరం) :** నగరంలోని ఐసీఎంఆర్ – ఎన్ఐఎన్‌లో పురుగుమందుల అవశేషాల విశ్లేషణ విషయంలో భారీ శాస్త్రీయ మోసం, నిధుల దుర్వినియోగం జరిగాయని ముంబైకి చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ అగ్రికల్చర్ (సెంటెగ్రో) అనే స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)కు ఏడాదికి దాదాపు రూ.4వేల కోట్ల బడ్జెట్ ఉంటుంది. ఈ ఐసీఎంఆర్ పరిధిలో పనిచేసే హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ – ఎన్ఐఎన్). సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం, ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎన్. సిన్హా (ఫోన్ నెం. 040–27197405), జూనియర్ శాస్త్రవేత్త దిలేశ్వర్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన బూటకపు పరిశోధన వివరాలు తెలిశాయి. దిలేశ్వర్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఆర్గానో ఫాస్ఫేట్ క్రిమిసంహారక మందుల ప్రభావానికి గురైన మొక్కల న్యూరోబిహేవియరల్, బయోజెనిక్ అమైన్ల వ్యక్తీకరణలపై పరిశోధన చేయడానికి డాక్టర్ ఎస్ఎన్ సిన్హాకు ఐసీఎంఆర్ రూ 41.47 లక్షలు కేటాయించింది. ఈ మొత్తాన్ని ఉపయోగించి డాక్టర్ ఎస్.ఎన్.సిన్హా, దిలేశ్వర్ కుమార్ 6 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అయితే ఆ పత్రాలు నకిలీ, తప్పుడు సమాచారంతో నిండి ఉన్నాయని సెంటెగ్రో కనుగొంది. ఈ నివేదికలు ప్రాథమిక పరిశీలనకు కూడా నిలబడవని, విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన శాస్త్రీయ నియమాలు, సూత్రాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని సెంటెగ్రో బలమైన సాక్ష్యాలను అందించింది. ఆశ్చర్యకరంగా ఐసీఎంఆర్ (ఢిల్లీ), ఎన్ఐఎన్ (హైదరాబాద్), ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) ఈ మోసానికి సంబంధించి పక్కా ఆధారాలను పరిశీలించిన తర్వాత కూడా మౌనం దాల్చాయి. ఎన్ఐఎన్ మాత్రం తాను ప్రచురించిన ఆరు పరిశోధక పత్రాల్లో ఒకదాన్ని ఉపసంహరించుకుంది.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ




**బొంరాస్‌పేట, మే 7 (జనస్వరం) :** మండల పరిధిలోని మెట్లకుంట నాగిరెడ్డిపల్లి గ్రామాల్లోని ఐకేపీ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వికారాబాద్ జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ తనిఖీ చేశారు.రైతులు 17 శాతం తేమతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. అనంతరం పలు రకాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఆయన వెంట డిపిఎం రాంమూర్తి తదితరులు ఉన్నారు.

## ఈతకు వెళ్లిన బాలిక మృత్యువాత

**బొంరాస్‌పేట, మే 7 (జనస్వరం) :** మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామ శివారులోని పటేల్ చెరువులో బుధవారం ఈతకు వెళ్లిన బాలిక అనంత లోకాలకు వెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగడి మైలారం గ్రామానికి చెందిన బలిజ ప్రవీణ్ కుమార్ మొదటి సంతానం భవ్యశ్రీ (11) కొడంగల్ పట్టణంలోని శ్రీ విద్యా టెక్నో స్కూల్లో 3వ తరగతి చదువుతుంది. వేసవి సెలవులు కావడంతో ఇంటి దగ్గరే ఉండి తోటి స్నేహితులతో కలిసి ఊరు చివర ఉన్న పటేల్ చెరువుకు ఈతకు వెళ్ళింది. ఈతకు వెళ్లిన బాలిక ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయింది. చెరువు సమీపంలో గొర్రెల మేపుతున్న పలువురు గొర్రెల కాపరులు బాలికను చెరువులో నుండి బయటకు తీసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న బాలిక తల్లిదండ్రులు చిన్నారిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

## బీసీ కులగణన నిబద్ధతగా చేపట్టండి : కాంగ్రెస్



**నెల్లూరు, మే 7 (జనస్వరం) :** నెల్లూరు ముత్తుకూరు రోడ్ సెంటర్ నందు కాంగ్రెస్ ఓబిసి కార్యవర్గ సమావేశంలో బీసీ కులగణనకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఓ బి సి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సిరివెళ్ల నరేష్ తెలిపారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు నాగరాజు ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీసీ కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టాలని ఉద్యమంలో భాగంగా తెలంగాణలో చేపట్టి 42 శాతం బీసీలకు అవకాశాలు కల్పించారని, దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబిసి కుల గణన నిర్వహిస్తామని చెప్పడం కాంగ్రెస్ ఉద్యమ విజయం అని సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ జనరల్ సెక్రెటరీ సుధీర్ పేర్కొన్నారు కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్, రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, ధనుంజయ్, సమీర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు


# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యం

**'ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు, మే 7 (జనస్వరం) :** ప్రపంచ శాంతికి విఘాతంగా మారిన ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్, పిఓకే ప్రాంతంలోని ఉగ్రవాద శిబిరాలపై జరిపిన ప్రతీకార దాడిని ఎంపీ మహేష్ కుమార్ స్వాగతించారు. స్థానిక శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ భారత సైన్యం ప్రతీకార దాడి నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సమావేశమై తదుపరి చర్యలపై చర్చించిందని ఎంపీ తెలిపారు. సైన్యం నిర్వహించిన ఆపరేషన్‌ను కేంద్ర మంత్రివర్గంతో పాటు యావత్ భారత్ జాతి ప్రశంసించిందని ఎంపీ పేర్కొన్నారు. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సరిహద్దుల్లో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారని ఎంపీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపు దాడులు నిర్వహించడం ద్వారా ఉగ్రవాదులకు భారత్ గట్టి హెచ్చరిక జారీ చేసిందని ఎంపీ అభిప్రాయ వ్యక్తం చేశారు. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపిందని, పాకిస్తాన్ తిరిగి దాడికి దిగితే తిప్పి కొట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఎంపీ తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయంలో ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, భారత సైన్యం అండగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు.

## విప్లవ జ్యోతి మన అల్లూరి : డాక్టర్ తులసిరెడ్డి



**పులివెందుల, మే 7 (జనస్వరం) :** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు ప్రజలు గర్వించదగ్గ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ అల్లూరి సీతారామరాజు వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మన్యం ప్రజల విముక్తి కోసం, వారి ఆర్థిక, సాంఘిక సముద్ధరణ కోసం తన సుఖాలను త్యాగం చేసి ఆత్మ బలి దానం చేసిన అమరజీవి అని కీర్తించారు.

**రవీంద్రుడు విశ్వ కవీంద్రుడు :**

నోబెల్ పురస్కార గ్రహీత, గీతాంజలి రచయిత, స్వర్గీయ రవీంద్ర నాథ్ ఠాగూర్ విశ్వ కవీంద్రుడు, సాహితీ సార్వ భౌముడు, కళామ తల్లి ముద్దు బిడ్డ అని తులసి రెడ్డి శ్లాఘించారు. రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతిని వేంపల్లిలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రవీంద్రుడు రాసిన జాతీయ గీతం జనగణమన జాతీయ స్ఫూర్తికి, దేశ భక్తికి ప్రతీక అన్నారు. తన సాహితీ విలువలతో భారత దేశానికి ప్రపంచం లోనే సమున్నత స్థానం కల్పించారు. ఆయన స్థాపించిన శాంతి నికేతన్ ఆదర్శ గురుకుల విద్యాలయమన్నారు. స్వర్గీయ ఇందిరా గాంధీ శాంతి నికేతన్ విద్యార్థి అని తులసి రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైదిక సిబ్బంది నియామకానికి ఆమోదం అభినందనీయం



**పులివెందుల, మే 7 (జనస్వరం) :** రాష్ట్రంలోని దేవాలయాలలో వైదిక సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం అభినందనీయమని బ్రాహ్మణ చైతన్యవేదిక నాయకులు రఘునాథ్ రావు ప్రసాద రావులు తెలిపారు. వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి ఆమోదం ఇవ్వడం హర్షనీయమన్నారు. గత 5 సంవత్సరాల నుండి నియామకాలు లేక దేవదాయ శాఖ లో పర్యవేక్షణ లేకుండా పోయిందని దీని వల్ల అవినీతి పెరిగిందన్నారు. వైదిక సిబ్బంది కొరతతో రెగ్యులర్ పూజలు చాలా చోట్ల అరకొరగా జరుగుతున్నాయని ఇప్పుడు సిబ్బంది నియమిస్తే సమ స్యలు తీరుతాయాన్నారు. భక్తులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. 16 ప్రముఖ ఆలయాలలో నిత్యాన్నదానం పథకం అమలు చేయాలని ఆదేశించడం హర్షనీయమని పేర్కొన్నారు. దేవాల యాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంబించడం శుభ సూచకమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు దేవాలయాలు అభివృద్ధి చెందాలని రాష్ట్రం టూరిజం కేంద్రం గా మారితే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని వారు తెలిపారు.

## ఉగ్రవాదులపై భారత్ దాడి.. కడప జిల్లాలో సంబరాలు



**పులివెందుల మే 7 (జనస్వరం) :** పాకిస్థాన్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్' పేరిట దాడి చేసిన విషయం తెలిందే. దీంతో కడప జిల్లాలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయండం సంతోషంగా ఉందని జిల్లా వాసులు పేర్కొన్నారు. ఈ తరుణంలో బుధవారం బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో యువకులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. భారత్ మాతాకి జై అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## నెట్టెం రఘురాంకు అభినందనల వెల్లువ



**నూజివీడు, మే 7 (జనస్వరం) :** ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాంను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు నియమించిన సందర్భంగా, జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రఘురాంను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, రఘురాంకి ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ పదవి లభించాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, గొల్లపూడి నాగేశ్వరరావు, యార్లగడ్డ రమేష్, బత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.ద

## పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయండి



**దెందులూరు, మే 7 (జనస్వరం) :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం అన్ని రకాల ప్రజల అభి వృద్ధి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు ఏర్పాటు చేసిన ఈ టీడీపీ లాంటి మహా వృక్షాన్ని అందరూ కాపాడుకుని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని మేదిన రావుపాలెం గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షులుగా పార్టీ సీనియర్ నేత గారపాటి రంగయ్య, ఉపాధ్యక్షులుగా బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు, గ్రామ కమిటీ సభ్యులుగా, పలువురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మురళి భీష్మ కొమ్మన ప్రసాదు సిరి శోళ్ల రంగారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చల్ల చింతలపూడి లో గ్రామ టీడీపీ అధ్యక్షులుగా వేమన రాము గౌడ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వర్గీయ టీడీపీ సీనియర్ నేత దేశంలోనే తొలిసారిగా నందమూరి తారక రామారావు విగ్రహానికి గుడి నిర్మించిన టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ వేమన గంగ రాజు విగ్రహాన్ని ప్రారంభించి ఆయనకి పూలమాలనేసి నివాళులర్పించారు. గ్రామ టీడీపీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, తెలుగు యువత నాయకులు ముమ్మడి వినయ్, పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని గెలిపించుకున్నాం.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించరా?

- ఈనెల 9న కలెక్టరేట్ వద్ద ధర్నా
- ఏపీటీఎఫ్ పిలుపు



**నంద్యాల, మే 7 (జనస్వరం) :** రాష్ట్రంలో ఉమ్మడి కుటుంబం అధికారంలోకి రావటానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, మరి సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విక్రమ్ అయినందున ఈ నెల 9న కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా గ్రంధాలు నిర్వహిస్తున్నట్లు ఏపీజీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీని నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రామచంద్రారెడ్డి కె.వి.శివయ్యలు తెలిపారు. ఈ నెల 5న రాష్ట్రంలోని అని తాలూకా కేంద్రాలలో నిరసనలు తెలియజేసినా ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించకపోవడం దారుణమన్నారు. రెండవ దశలో ఈ నెల 9న ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 1 నుండి 5 తరగతులతో మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ పాఠశాలలు గానే కొనసాగించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలకి సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం రెండు ఎస్‌జీటీ పోస్టులు ఉండేవిదంగా చూడాలని, ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగుతున్న చోట, 6, 7 తరగతులు ఉంటే 4 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలన్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలన్నారు ఐఆర్ 30 శాతానికి తగ్గకుండా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో భాస్కర్ రెడ్డి వీరేశ్వర్ రెడ్డి జాకీర్ హుస్సేన్ నాగేశ్వరరావు రాజకుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కృషి



**నంద్యాల, మే 7 (జనస్వరం) :** జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు, గత నెల 16న కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవం కార్యక్రమంలో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత పాతిక సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్నామన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు ఇంకా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవలను జీవితాంతం కొనసాగిస్తామన్నారు. అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ సుదీర్ఘకాలంగా దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, వారి సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ రవి కృష్ణకు కళా రంగ సేవలకు రాష్ట్రస్థాయి కందుకూరి పురస్కారం, గతంలో కళా రత్న హంస పురస్కారం, సామాజిక సేవలకు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకోవడం దివ్యాంగులకు సంతోషకమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటరావు, రంగస్వామి, అవుకు రంగడు, సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, ఇంతియాజ్, వీరభరతుడు, దివ్యాంగుల ఉద్యోగ విభాగం కన్వీనర్ రామ కిషోర్, మహిళా విభాగం కన్వీనర్లు కళ్యాణి, రమజాబి, కార్యాలయ కార్యదర్శి అలా మధు, కార్యవర్గ సభ్యులు చలపతి, శ్రీనివాసులు, దుర్గారావు, కిరణ్ కుమార్, నబి రసూల్ దివ్యాంగుల సంక్షేమ సంఘం శ్రేయోభిలాషులు పోసిన సుబ్బారావు, తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చెక్కులు అందజేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**విజయవాడ, మే 7 (జనస్వరం) :** సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ఆర్థికసహాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమం బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.4,12,353 విలువైన ఆర్థికసాయం మంజూరైంది. చెక్కులతో పాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిని కూడా ఎమ్మెల్యే వాకబు చేశారు. తమకు అందించిన సాయంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారి మహోత్సవంలో భారీ అన్నసమారాధన





**ఏలూరు, మే 7 (జనస్వరం) :** స్థానిక 44వ డివిజన్ గన్ బజార్‌లోని బంగారు నాగన్న వీధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ఘనంగా మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పొలిమేర దాసు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానితులైన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, "గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలి. అన్నదానం అన్నదానాల్లో శ్రేష్ఠం. ప్రతి ఒక్కరూ అమ్మవారి కృపకు పాత్రులవ్వాలి" అని ఆకాంక్షించారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు బొల్లం లీలా సాయి, దుర్గారావు, తంబీ, పండు, జోజీ, వెంకటేష్, శ్యామ్, రవి, రమేష్, రాజేష్, శ్రీరామ్ తదితరులు, గంగానమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, అలాగే భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సర్వేపల్లిలో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియపై అవగాహన



**సర్వేపల్లి, మే 7 (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, పొదలకూరు మండలం శ్రామిక గిరిజన కాలనీ వాసులకు కొత్త రేషన్ కార్డుల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల ప్రక్రియను పూర్తిగా ఆన్లైన్‌లోకి తీసుకువచ్చింది. ప్రతి అర్హుడు ఆన్లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డు నమోదు, అడ్రస్ మార్పు, పేరు చేర్పు, తొలగింపు వంటి సేవలను సచివాలయాల్లో పొందవచ్చు" అని తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్ర స్థాయిలో రేషన్‌కార్డుల స్మార్ట్ కార్డు ప్రక్రియను ప్రారంభించిన విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. అట్టడుగున ఉన్న పేద గిరిజనులకు, ఇప్పటివరకు రేషన్ కార్డు లేని వారికి ప్రత్యేకంగా దృష్టి సారించి, కూటమి నాయకులు తమ గ్రామాల్లో సచివాలయాల ద్వారా రేషన్ కార్డులు అందుబాటులోకి తేవాలని బొబ్బేపల్లి సురేష్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఏం.సి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సుబ్రహ్మణ్యం మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో విప్లవ వీరుడు అల్లూరి వర్ధంతి



**పాలకొల్లు, మే 7 (జనస్వరం) :** పట్టణ పరిధిలో గల జీవీఎస్‌వీఆర్‌ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన అనేకమంది వీరుల్లో ఆంధ్రదేశానికి చెందిన అల్లూరి సీతారామరాజు ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సవర జాతీయులతో కలిసి సైన్యం ఏర్పాటు చేసి, రంప తిరుగుబాటును నడిపారని వివరించారు. అల్లూరి బ్రిటిష్ వర్గాలు గిరిజనులపై హింసాచారాన్ని కొనసాగించడాన్ని చూసి, స్వయంగా లొంగిపోయిన ఏకైక స్వాతంత్ర్య సమరయోధుడని చెప్పారు. "నా మరణంతో నేను మాత్రమే అంతం కావడం కాదు... ఇంకా అనేక మంది సీతారాములు జన్మించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని పడగొడతారు" అనే ఆయన చివరి మాటలను ప్రస్తావించారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి చిరంజీవిగా నిలిచారని విద్యార్థులకు వివరించారు. అనంతరం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారత్ మాతాకీ జై నినాదాలతో వాతావరణం మార్మోగించింది. విద్యార్థులలో జాతీయ భావజాగృతిని పెంచేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ వేడుకల్లో పీఎంసీ చైర్మన్ కరణం పాపారావు పాల్గొన్నారు.

# ప్రస్తుత రబీలో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

- ఇప్పటివరకు రూ.501 కోట్ల విలువైన 2.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం
- 390 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసాం
- 55 లక్షల గోనెసంచుల,1920 వాహనాలు వినియోగిస్తున్నాం
- గోనెసంచుల, హమాలీలు, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నాం
- జేసీ పి.ధాత్రిరెడ్డి



**ఏలూరు, మే, 7 (జనస్వరం) :** ప్రస్తుత రబీలో రైతుల నుండి ఇప్పటివరకు రూ.501 కోట్ల విలువచేసే 2.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణపై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను బుధవారం తన ఛాంబర్లో పాత్రికేయుల సమావేశంలో జేసీ ధాత్రిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్లో తగినంత సాగునీరు అందుబాటులో ఉండడం, వాతావరణం అనుకూలించడంతో ధాన్యం దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. 10 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ప్రస్తుత రబీలో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని నిర్ణయించామన్నారు. ప్రస్తుత రబీలో ఇంతవరకు రూ.501 కోట్ల విలువైన 2.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి, రూ.390 కోట్లను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, ధాన్యం సేకరణ చేసిన 48 గంటలలోనే రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేశామని, అధిక శాతం మంది రైతులకు 24 గంటల లోగా సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ-క్రాప్‌లో నమోదైన 78 వేల ఎకరాలలో 3.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. గత రబీలో 2.06 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం కాగా, 2023 రబీలో 2.16 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా ఉందన్నారు. అధిక దిగుబడి నిచ్చే రెండు వరి పంట రకాలు పీఆర్ 126, ఎంటీయూ 1121 రకాలు 70 వేల ఎకరాలలో రైతులు వేశారన్నారు. జిల్లాలో 180 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామన్నారు. ధాన్యం సేకరణలో ప్రధానమైన గోనెసంచుల, హమాలీలు, రవాణా సమస్యలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించామన్నారు. ధాన్యం సేకరణ కేంద్రంలోను, మిల్లర్ల వద్ద తేమ శాతం కొలిచేందుకు ఒకేరకమైన యంత్రాలను వినియోగించిన కారణంగా తేమ శాతంలో వ్యత్యాసం సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు. ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో 58 లక్షల గోనెసంచులను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు నాణ్యమైన గోనెసంచులను అందించేందుకు గోనెసంచులను 3 దశలలో పరిశీలించామన్నారు. ముందుగా మిల్లర్లు పరిశీలించిన తరువాత మండల స్థాయిలో కస్టోడియన్ అధికారులు మిల్లర్ల దగ్గర పరిశీలిస్తారని, అనంతరం రైతు సేవా కేంద్ర వద్దకు గోనెసంచుల వచ్చినతరువాత వాటిని సంబంధిత రైతుల సమక్షంలో పరిశీలించి గోనెసంచుల నాణ్యతను సదరు రైతులు ధృవీకరిస్తారన్నారు. హమాలీల సమస్య కూడా లేదన్నారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా 1920 వాహనాలను ధాన్యం రవాణాకు సిద్ధం చేశామన్నారు. అవసరమైతే మరిన్ని గోనెసంచుల, వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడా ధాన్యం దెబ్బతినలేదని, రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాలేదన్నారు. 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యంగా ఎఫ్సీఐకి నిర్ణయించామన్నారు. తాను పండించిన ధాన్యాన్ని విక్రయించడంలో జిల్లాలోని ఏ ఒక్క రైతు ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకున్నదన్నారు. ధాన్యం అమ్మకంలో రైతుల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్‌కు వచ్చే సమస్యలను పౌర సరఫరాలు, రెవిన్యూ, వ్యవసాయం, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరిస్తున్నారని జేసీ ధాత్రిరెడ్డి తెలియజేసారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శివ రామ్మూర్తి, డీఎస్ఓ ప్రతాపరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**హాజరైన అన్ని పార్టీల నాయకులు**





**జగ్గంపేట, మే 7 (జనస్వరం) :** స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు. జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి బీటెక్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో అమ్మవారి రథంతో గ్రామోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు), వాసవి క్లబ్ వి210 ఏ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, బీజేపీ ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవీ మాత మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 108 మంది ఆర్యవైశ్య మహిళలచే వాసవి సహస్ర అష్టోత్తర పూజ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారి కాకి రిషిత భరతనాట్యం నిర్వహించి ఆహుతలను అలరించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు (పద్మా సెరామిక్) కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు పాఠం శెట్టి సూర్యచంద్ర, మానేపల్లి బంగార్రాజు, కొత్త శ్రీరామకృష్ణ, దారా శ్రీనివాస్, చిత్రపు బాబు, బొండాడ జగన్, వి నాగసత్య, బి వీరసత్య, పొట్టి రాజేష్, రామానుజ, కాకి ఆనంద్, బోండా అయ్యప్ప, బొండాడ రాజేష్ అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ సోమాలమ్మ అమ్మవారి జాతర

- భక్తులతో కిటకిటలాడుతున్న అమ్మవారి ఆలయం
- మొక్కులు తీర్చుకుంటున్న వేలాది మంది భక్తులు



**ఉంగుటూరు, మే 7 (జనస్వరం) :** అమ్మలగన్నమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, భక్తుల కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా కొలువుతీరిన శ్రీ సోమాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మండలంలో అక్కుపల్లి గోకవరం గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. జాతర ప్రారంభమైన సందర్భంగా అక్కుపల్లి గ్రామ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. అమ్మవారికి కుంకుమార్చన, మంగళ హారతితో పాటు అమ్మవారికి ప్రత్యేక నైవేద్య నివేదన ధ్వజారోహణ ఆలయ అర్చకులచే వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సోమలమ్మ అమ్మవారు చాలా మహిమగల తల్లి అని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవలిగా విరాజిల్లుతూ అక్కుపల్లి గోకవరం పరిసర గ్రామాల ప్రజలను కంటికి రెప్పవలె కాపాడుతున్న కల్పతరువుని కొనియాడారు. ఈ జాతర మహోత్సవాలు 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారని, మే నెల ఒకటో తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ జాతర మహోత్సవాలు గ్రామస్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యం కోసం తాగునీరు, వైద్య ఆరోగ్య సౌకర్యాలు దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేశామని, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఈ జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకుని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ వారు కోరారు.

## మంత్రి ఆనంతో మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు భేటీ



**నెల్లూరు మే 7 (జనస్వరం) :** దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దళిత నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రితో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆ దూరి రత్నం, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాలపల్లి శ్రీనివాసులు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రవికుమార్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆదూరి దామోదర్ మన ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు పలాల కార్తీక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సింధూర్

**బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్**



**నెల్లూరు, మే 7 (జనస్వరం) :** భారతదేశానికి విరోధంగా కుట్రలు పన్నుతూ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే పాకిస్తాన్‌కి ఈ దాడి గట్టి హెచ్చరిక అని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతి భార్య నుదిటి సింధూరాన్ని చెరిపివేసిన ఉగ్రవాదుల తీరుకు భారత సైన్యం ఘాటైన ప్రతీకారం తీర్చుకుందని, ఇది 'నయా భారత్'. కళ్ల ముందే కలల్ని ధ్వంసం చేసిన వారికి ఇదే సరైన సమాధానం అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత భద్రతా దళాలకు హృదయపూర్వక అభి నందనలు తెలియజేశారు. వీర జవాన్ల ధైర్యానికి, సమర్థతకు జోహార్లు తెలిపారు. ఉగ్రవాదుల కవ్వి ంపు చర్యలకు మౌనంగా ఉండే రోజులు పోయాయని భారత్ కన్నెర్ర చేస్తే పాకిస్తాన్ నేలమట్టమ వుతుందనే విషయాన్ని భారత సైన్యం మరోసారి నిరూపించిందని, ఈ విజయం దేశ ప్రజలందరికీ గర్వకారణం." అని అన్నారు

## గిరిజనుల హక్కుల సాధనకై అల్లూరి ఉద్యమ స్ఫూర్తి


- చింతపల్లి పంచాయతీ సర్పంచ్ పుష్పలత
- పంచాయతీ కార్యాలయంలో అల్లూరి వర్ధంతి సభ



**చింతపల్లి, మే 7 (జనస్వరం) :** బ్రిటిష్ వలస వాద పాలనను తుడిచివేయాలన్న దీక్షతో గిరిజనులను ఐక్యపరిచి అఖండ పోరాటం సాగించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని చింతపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నిర్వహించారు. గిరిజనుల స్థితిగతులను సమగ్రంగా అర్థం చేసుకుని, వారి హక్కుల సాధనకు తన జీవితం అంకితమైన అల్లూరి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి వీరత్వాన్ని ఉదాహరిస్తూ గిరిజన యువత అల్లూరి ఆదర్శంగా నిలిచేలా కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. అల్లూరి ఆశయాల అమలే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రామకృష్ణ, ప్రశాంతి, సునీత, మంజుల వాణి, రమణమ్మ, హరి ప్రసాద్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరపురంలో హృదయ మేరీ మాత ప్రతిష్ట మహోత్సవం

**ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**దెందులూరు, మే 7 (జనస్వరం) :** ఏలూరు రూరల్ మండలం మహేశ్వర పురం గ్రామంలోని కొల్లేటి నిష్కలంక హృదయ మేరీ మాత టవర్, ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి ఏలూరు రూరల్ మండల కూటమి నాయకులు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ నిష్కలంక హృదయ మేరీ మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరుతూ ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరు నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ప్రత్తిపాడు, మే 7 (జనస్వరం) :** ఏలేశ్వరం మండలం రమణయ్యపేట, మార్కండేయపురం గ్రామాలలో తాగునీటి సౌకర్యానికి సుమారు రూ.3 లక్షల వ్యయంతో రెండు నూతన బోర్వెల్‌లకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేపట్టారు. అనంతరం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు సుమారు రూ.26 లక్షల వ్యయంతో వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై టీడీపీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమంను 90 రోజులపాటు నిర్వహించి అనంతరం 25000 విలువ చేసే కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, దానిలో భాగంగానే సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రెండు నెలలు అనారోగ్యం రీత్యా ప్రజలలో లేకపోయినా పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందారని వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీఓ సూర్యనారాయణ, జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) సూతి భూరయ్య, పసల సూరిబాబు, చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, కొప్పుల బాబ్జి, అలకరాజు, బుద్ధ సూర్యప్రకాష్, బ్యాంకు రాజు, శ్రీధర్, మైరాల కనకారావు, జిగటాపు సూరిబాబు, పలివెల వేంకటేశ్వరరావు, పలివెల. శ్రీను, గంగిరెడ్ల మణికంఠ, కర్ణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అల్లూరి పోరాటం భవిష్యత్తు తరాలకు ఆదర్శం

**ఎంపీపీ అనూష దేవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు**



**చింతపల్లి, మే 7 (జనస్వరం) :** మన్యం వీరుడు బ్రిటిష్ పాలకుల గుండెల్లో గడగడలాడించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు మండలంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీఓ యూవీఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజల పట్ల అల్లూరి సీతారామరాజు ఉన్న మమకారం, వారి హక్కుల కోసం చేసిన పోరాటం భవిష్యత తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సీతారామరాజు చూపిన ధైర్యం, త్యాగమే మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలోని పలు గ్రామాలలో అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రజలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, మండల విస్తరణ అధికారి తారక రామారావు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందించాలి

- రెడ్ క్రాస్ సేవలు, సభ్యత్వాలు విస్తరించాలి
- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు, మే 7 (జనస్వరం) :** రెడ్ క్రాస్ సేవలను ఇంకా విస్తరింపచేసి రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రెడ్ క్రాస్ నూతన కార్యవర్గానికి సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ నూతన చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మరియు ఏలూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేసేలా, రెడ్ క్రాస్ సభ్యత్వాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి వంటి విషయాలను నూతన కమిటీ సభ్యులతో కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ శాఖ ముందుండేలా నూతన కమిటీ పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, మేతర అజయ్ బాబు, ఎంవివి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌తో నరసాపురం పార్లమెంటు పరిశీలికులు ముదునూరి భేటీ



**తాడేపల్లి, మే 7 (జనస్వరం) :** స్థానిక వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత జగన్ రెడ్డితో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. పార్లమెంటులో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని, రీజినల్ కో-ఆర్డినేటర్ల సూచనలతో జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం సమన్వయకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలని, అలాగే పార్లమెంటులో ఉన్న ఏడు స్థానాల్లో గెలుపులో మీ పాత్ర చాలా కీలకమైందంటూ జగన్ సూచించారని తెలియజేశారు. ప్రజా సమస్యల మీద నిరంతరం పార్లమెంట్ పరిశీలకులుగా, జిల్లా పార్టీ అధ్యక్షులు, అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్తలతో, వైసీపీ నాయకులతో కలిపి ప్రజల పక్షాన పోరాడాలని సూచించారని తెలిపారు.

# విప్లవ జ్యోతి.. అల్లూరి సీతారామరాజు





**కొయ్యూరు, మే 7 (జనస్వరం) :** మండలంలోని రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు స్మారక ఉద్యానవనంలో బీజేపీ ఆధ్వర్యంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్, ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి, అల్లూరి కాల్చి చంపబడిన చింతచెట్టు ప్రాంగణంలో నివాళులర్పించారు.

**స్మారక ప్రదేశాల అభివృద్ధిపై మాధవ్ హర్షం :**
ఆయన మాట్లాడుతూ, 2012లో ఓ దినపత్రికలో వచ్చిన కథనాన్ని చూసి మన్నెడు మర్మమెరిగిన అభిమానంతో అల్లూరి స్మారక ప్రదేశాల అభివృద్ధికి తనవంతు కృషి ప్రారంభించినట్లు తెలిపారు. టి.సుబ్బిరామిరెడ్డి, కొత్తపల్లి గీత సహకారంతో రూ.పది లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం కేంద్ర మంత్రి సురేష్ ప్రభు నిధులతో కోటి రూపాయల నిధులు మంజూరు చేయించారని వివరించారు. రాజేంద్రపాలెం, మంప, కృష్ణదేవిపేటలో అల్లూరి స్మారక ప్రదేశాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మరింత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అందరి సహకారం అవసరమని సూచించారు.

**కేంద్ర ప్రభుత్వ పురోగతి :**
ఆజాదిక అమృత్ మహోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర సమరయోధుల ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భీమవరంలో అల్లూరి విగ్రహావిష్కరణను స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించడం గర్వకారణమన్నారు. లంబసింగిలో గిరిజన మ్యూజియం అభివృద్ధికి 9 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు.

**ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ చర్యలు :**
అల్లూరి వర్ధంతి రోజునే కేంద్రం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరిపినట్టు గుర్తుచేశారు. ఉగ్రవాదం, సంఘవిద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపడం అభినందనీయమన్నారు.

**ప్రత్యేక పిలుపు :**
భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా యువతరం ముందుకు సాగాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, పరమేశ్వరరావు, పరశురామ రాజు, సురేంద్రమోహన్, గాదె శ్రీనివాస్, అరిమెల రాజు, చంద్రావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## కన్నీరు తుడుస్తా.. కష్టాలు తీరుస్తా..

- ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా
- జనవాణిలో పాల్గొన్న ఎమ్మెల్యే



**యలమంచిలి, మే 7 (జనస్వరం) :** నియోజకవర్గంలో రాంబిల్లి అర్జీదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా, వారి కష్టాలు తీరుస్తా నంటూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉద్ఘాటించారు. బుధవారం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రాగా ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సుమారు 100కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు, కుటుంబ సమస్యలు, కొత్త ఫించన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా అధికారులతో పాటు నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న గ్రామాల్లో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించుకోవాలి

**సమరసత సేవ ఫౌండేషన్ పిలుపు**



**అచ్యుతాపురం, మే 7 (జనస్వరం) :** మండలానికి చెందిన కొండకర్ల గ్రామంలో బుధవారం రామాలయంలో సమరసత సేవ ఫౌండేషన్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా, ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి.రమణ మాట్లాడుతూ, ఈనెల 22న గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభ వంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

**హనుమంతుని విజయగాథల స్మరణ :**
సభలో ప్రసంగించిన కొల్లి అప్పారావు, రావణాసురునిపై విజయం సాధించి శ్రీరాముడు అయోధ్య చేరిన సందర్భంగా జరిగిన విజయోత్సవాల్లో హనుమంతుడి పాత్రను గుర్తు చేశారు. శ్రీరామ నవమి నుండి పౌర్ణమి వరకు హనుమాన్ విజయోత్సవాలు జరుపుకునే ఆనవాయితీ ఉందని, ఈ నెల 22న వైశాఖ బహుళ దశమి నాడు హనుమాన్ జయంతి నిర్వహించబడుతుందని వివరించారు.

**సంప్రదాయాలను పాటిస్తూ ఉత్సవాలు :**
వారం వారం భజన కార్యక్రమాలు, పౌర్ణమి రోజున సామూహిక హారతులు, ఏకాదశి నాడు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**కీ నాయకుల పాల్గొనడం :**
ఈ సమావేశంలో సబ్ డివిజన్ సభ్యులు గుడివాడ రమణ, సన్నిది ఈశ్వరరావు, కోసూరు భానుప్రకాశ్, కందుల భవాని, కంఠంరెడ్డి ఆదిలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన పథకానికి విరాళం



**శ్రీశైలం, మే 7 (జనస్వరం) :** శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి బుధవారం బి.రాధాకృష్ణమూర్తి, హైదరాబాద్ రూ.1,00,000ల విరాళం మొత్తాన్ని పర్యవేక్షకులు జి.రవికు అందజేశారు. దాతకు విరాళానికి తగు రసీదు శ్రీస్వామివార్ల జ్ఞాపిక, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు చేయూతగా నిలుస్తోంది

**ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ, మే 7 (జనస్వరం) :** పేద ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పెద్ద పాత్ర పోషిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు తక్షణ ఆర్థిక సాయం అందుతోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. బుధవారం విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరువూరు మండలానికి చెందిన గుడిమెట్ల వీరభద్రరావు కుటుంబానికి రూ.2 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) పత్రాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ బాధితుని కుమారుడు గుడిమెట్ల రామారావుకు అందజేశారు.

**గుండె చికిత్స కోసం తక్షణ సహాయం :**
గుడిమెట్ల వీరభద్రరావు గుండె సంబంధిత సమస్యలతో పాటు దయాలసిస్ చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది. ఎల్.ఓ.సి అందుకున్న గుడిమెట్ల రామారావు ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "ఈ సాయంతో మా కుటుంబానికి తక్షణ ఉపశమనం లభించింది," అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు), తిరువూరు పట్టణ 15వ వార్డ్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, తిరువూరు యువత ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, తెలుగు దేశం నాయకులు వేముల చక్రవర్తి, పర్వతం శ్రీనివాసరావు, మోదుగు వెంకటేశ్వరరావు, గుంజా రాంబాబు, సజ్జారవి తదితరులు పాల్గొన్నారు.

## పెదవలసలో ఐదేళ్లుగా బీఎస్ఎన్ఎల్ సేవలు అంతరాయం

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న కూటమి నేతలు



**చింతపల్లి/జీకేవీధి, మే 7 (జనస్వరం) :** జీకేవీధి మండలంలోని పెదవలస పంచాయతీ ప్రధాన కేంద్రంలో ఐదేళ్లుగా బీఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులో లేనందున గ్రామస్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 2019లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం పూర్తై రెండు నెలల పాటు సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, అంతలోనే సెల్ టవర్ పని చేయడం ఆగిపోయింది. అప్పటినుంచి నేటి వరకు సేవలు తిరిగి ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులు, ప్రభుత్వ సేవలను వినియోగించుకునే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ నెట్‌వర్క్ లేని పరిస్థితి గ్రామాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి వేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు, విద్య సంబంధిత సమాచారం, ప్రభుత్వ పథకాల నమోదు, ఆరోగ్య సలహాలు వంటి అవసరాల కోసం మొబైల్ నెట్‌వర్క్ మీద ఆధారపడాల్సి వస్తోంది. కానీ నెట్‌వర్క్ లేకపోవడం వల్ల వారు పొరుగు గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. పెదవలస చుట్టుపక్క గ్రామాల్లో జియో, ఎయిర్‌టెల్ టవర్లు ఉన్నా, పెదవలసలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉండడం ఆవిష్కృతంగా ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తోందని మండిపడ్డారు. అత్యవసర సేవలైన 108, 104 అంబులెన్స్ సేవలు, వైద్య సేవల కోసం అవసరమైన కాల్స్ చేయడానికి కూడా నెట్‌వర్క్ లేని పరిస్థితి ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు పలు పత్రికల ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో టవర్ ఉన్నా లేనట్టే ఉంది. ఇది అధికారుల నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ అని వారు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఈ సమస్యపై స్పందించి టవర్ మరమ్మతులు పనులు పూర్తి చేసి సెల్ సేవలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ, గ్రామస్థులు, స్థానిక కూటమి నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

శ్రీ శ్రీ మరిడమాంబ అమ్మవారి పండగ సందర్భంగా

## ఘనంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**యలమంచిలి, మే 7 (జనస్వరం) :** నియోజకవర్గంలోని అచ్యుతాపురం మండలంలో శ్రీ శ్రీ మరిడమాంబ అమ్మవారి పండగ సందర్భంగా భోగాపురం క్రికెట్ అసోసియేషన్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా అచ్యుతాపురం జడ్పిటీసీ లాలం రాంబాబు, అచ్యుతాపురం బీజేపీ మండల అధ్యక్షులు కూండ్రపు నాయుడు బాబు, సీఐటీయూ మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడులు రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం ఇరుజట్ల క్రీడాకారులు పరస్పరం పరిచయాన్ని కలిగి ఉత్సాహంగా మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటీసీ లాలం రాంబాబు మాట్లా డుతూ, క్రీడలు మనిషికి శారీరక ధృఢత్వం, ఆరోగ్యాన్ని అందించడమే కాకుండా, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు తెచ్చిపెడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిం చడం వల్ల మట్టిలో మాణిక్యాలైన ప్రతిభను గుర్తించి, ఐపీఎల్ వంటి అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే అవకాశాలు లభిస్తాయని చెప్పారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భోగాపురం క్రికెట్ అసోసియేషన్ బోర్డుకు ధన్యవాదాలు తెలిపారు. జరిగిన మ్యాచ్‌లో చోడపల్లి టీం భోగాపురం జట్టుపై విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కే. పటేల్, ఎల్. అనిల్, జి. శ్రీను, కే. సాయి, డి. ప్రకాష్, జి. స్వరూప్, పి. లోకేష్, ఎల్. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ, అంతరిక్ష రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశ


**సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక సమావేశం**




**అమరావతి, మే 7 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ రక్షణ, అంతరిక్ష రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డీఆర్డీఓ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర డిఫెన్స్-ఏరోస్పేస్ హబ్ సలహాదారు డా. జి.సతీష్ రెడ్డి సీఎంని కలిసి, రాష్ట్రంలో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాల అభివృద్ధిపై సమగ్ర ప్రజెంటేషన్ అందించారు. రాబోయే డిఫెన్స్-ఏరోస్పేస్ పాలసీ రూపకల్పనలో అనుసరించాల్సిన ఉత్తమ ఆచరణలపై అనేక విలువైన సూచనలు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించాలని డా.సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ అనంతరం సీఎం చంద్రబాబు డా. సతీష్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. రక్షణ రంగానికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ మాట్లాడుతూ, "ఈ ప్రణాళిక రాష్ట్రానికి ఉద్యోగ అవకాశాలను తీసుకురావడమే కాదు, దేశ రక్షణ రంగ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో శక్తివంతమైన రక్షణ రంగ పునాదులు వేసుకుంటోంది," అని తెలిపారు. రాష్ట్రంలోని కీలక ప్రాంతాల్లో డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్‌ల ఏర్పాటుకు ప్రాథమిక చర్చలు కూడా ఈ సమావేశంలో సాగినట్లు తెలుస్తోంది.

## కారుణ్య నియామకానికి 15 సంవత్సరాలా?

**కోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు న్యాయం**


The Court made the following:

ORDER:

This Writ Petition is filed under Article 226 of the Constitution of India for the following relief/s:-

"...to issue a Writ of Mandamus or any ether appropriate writ order or direction declaring the action of the respondents in not providing the compassionate appointment to the 2nd petitioner by considering the representations dated 17.07.2023, 08.07.2024 and 19.12.2024 of the 1st petitioner i.e., mother of the 2nd petitioner on the death of the 1st petitioner husband i.e., D.Srinivasulu, SGT, as illegal arbitrary and violtion of principles of natural justice land consequently direct the respondents to provide compassionate appointment to the 2nd petitioner in any post in terms of G.O.Ms.No.13 Education (SEPS-1) Department dated 06.10.2009 and pass such other order or orders...."

2. Heard Ms.Mahalakshmi, learned counsel representing Sri Veer, learned counsel for petitioners and learned Government Pleader for Services-II for respondents.

3. Petitioner No.1 is wife of deceased employee and petitioner No.2 is son. Husband of the petitioner No.1 while working as Secondary Grade Teacher in Gandhi Aided Elementary School, Ambapuram, died in harness on 12.11.2012 due to ailment of cancer by then he was surviving by wife and minor children. Petitioner No.1 initially requested for considering compassionate appointment for his son, as he was minor then, the same could not be considered on the ground that he was below the age of 16 years. Later, on attaining majority, petitioner No.1 has once again made representation dated 17.07.2023, for which respondent No.5 has submitted report to the respondent No.2. Later, petitioner No.1 has once again made

2 / 4



**నంద్యాల, మే 7 (జనస్వరం) :** జిల్లాలో కారుణ్య నియామకానికి 13 సంవత్సరాల పాటు అధి కారాల చుట్టూ తిరిగి, చివరికి కోర్టు ఆశ్రయంతో న్యాయం లభించిన అరుదైన సంఘటన చోటు చేసుకుంది. బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామానికి చెందిన డి.శ్రీనివాసులు గాంధీ ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ 2012లో అనారోగ్యంతో మరణించారు. ఆయన కుమారుడు అవినాష్ నిబంధనల ప్రకారం వెంటనే కారుణ్య నియామకానికి దరఖాస్తు చేశాడు. అయితే, 13 సంవత్సరాల పాటు మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల వద్ద బ్రతిమాలినా, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. అంబాపురం ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం విలీనం చేయడం వల్ల పోస్టు ఇవ్వలేమని అధికారులు తిరస్కరించారు.

**హైకోర్టు చొరవతో న్యాయం :**
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అజాంబేగ్ సహాయంతో, హైకోర్టులో మార్చి నెలలో రిట్ దాఖలు చేశారు. ప్రభుత్వం 113 జీవో ప్రకారం ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడి మరణానంతర కారుణ్య నియామకానికి అవకాశముందని, కలెక్టర్ ఆధ్వర్యంలో నియామకం ఇవ్వవచ్చని పాయింట్ ఉంచారు.

**కొనసాగిన పోరాటానికి విజయవీణ :**
హైకోర్టు, ప్రముఖ న్యాయవాది కృష్ణమూర్తి వాదనలతో, మే నెలలో అవినాష్‌కు కారుణ్య నియామకం కల్పించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అవినాష్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. "బతుకుదెరువు కోసం అలమటించగా, న్యాయం కోసం అజాంబేగ్ వంటి నాయకులు వెన్నంటి నిలబడ్డారు. వారి సహకారంతో న్యాయం సాధ్యమైంది," అని ఆయన పేర్కొన్నారు.

**వందలాది దరఖాస్తులు పెండింగ్ :**
జిల్లాలో కారుణ్య నియామకం కోసం వందలాది దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కుటుంబాల బాధలు ఎప్పుడు తీరుతాయో, వారికి న్యాయం ఎప్పుడు లభిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న వేదన వర్ణనాతీతం.

## ఏకగ్రీవంగా జర్రెల గ్రామ కమిటీ ఎన్నికలు



**చింతపల్లి/జి.కె. వీధి మే 7 (జనస్వరం) :** జీకే వీధి మండలంలోని జర్రెల పంచాయతీలోని గ్రామ కమిటీ ఎన్నికలు సుశ్రుతంగా నిర్వహించబడి, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ ఎన్నికలను టీడీపీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, జి.కె. వీధి మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ నేతృత్వంలో బుధవారం నిర్వర్తించారు. గ్రామంలో జరిగిన రచ్చబండ సమావేశంలో గ్రామ ప్రజల సమక్షంలో కొత్త గ్రామ కమిటీని ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మణుగూరు రంగారావు, ఉపాధ్యక్షుడిగా సాగిన కొండబాబు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా సాగిన మురళి, కించె లక్ష్మి పడాల్ బాధ్యతలు చేపట్టగా, కోశాధికారిగా పాసేల బాబురావు ఎంపికయ్యారు. అలాగే కార్యదర్శులుగా రీమల బుజ్జిబాబు, అంపురంగి కొండబాబు, డొంకాడ అప్పారావు, బీరంగి రాజుబాబు, లువ్వాబు మత్యారాజు, కిముడు ఈశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన అన్ని వర్గాల సమన్వయంతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, పంచాయతీకి సంబంధించి గ్రామంలో ఉనికిలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి పని చేస్తామని తెలియజేశారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఇది గ్రామస్థుల ఐక్యతకు ప్రతిబింబమని నాయకులు అభిప్రాయపడ్డారు.

## పవర్ లిఫ్టింగ్‌లో జనసైనికుడికి మొదటి బహుమతి

- జనసేన పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు
- ఉదయగిరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కల్లూరు సురేంద్ర రెడ్డి



**నెల్లూరు, మే 7 (జనస్వరం) :** వరల్డ్ రా పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన సబ్ జూనియర్ కేటగిరిలో వెయిట్ 67.5 ఫుల్ పవర్, డెడ్ లిఫ్ట్ పోటీలో ఉదయగిరి మండలం శకునాలపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు కొమ్మరశెట్టి కేశవ భరత్ మొదటి బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా భరత్ తండ్రి రాజకుమార్ మాట్లాడుతూ తను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నప్పటికీ అంకుటిత దీక్ష, అలుపెరగని పోరాటంతో ఈ విజయం సాధించాడని కొనియాడారు. భవిష్యత్తులో తన కుమారుడు అనుకున్న స్థాయికి వెళ్లాలని, తన లక్ష్యాన్ని చేరుకోవాలని దీవించారు. నా కుమారుడికి పవన్ కళ్యాణ్ అంటే ఎనలేని అభిమానం అని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇదంతా సాధించినట్లు తెలిపారు. అనంతరం ఉదయగిరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కల్లూరు సురేంద్ర మాట్లాడుతూ కేశవ భరత్ అనారోగ్యంతో బాధ పడుతున్నప్పటికి పట్టుదలతో నిరంతరం శ్రమించి గొప్ప ఘనవిజయం సాధించినందుకు జనసేన పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కేశవ భరత్‌కి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు.